జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం, మే 02, 2024 పేజీలు : 8



## పార్లమెంటు ఎన్నికల్లో గెలిస్తే మరింత అభివృద్ధి

- నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- ప్రజలు బిఆర్ఎస్ ను నమ్మే పరిస్థితి లేదు
- వేములవాడ నుండే బండి సంజయ్ కి బుద్ధి చెప్పాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది, ఎంపీ అభ్యర్థి రాజేందర్ రావు
- నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యాలయం ప్రారంభం

*వేములవాడ, మే 1, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర్ గార్డెన్ లో వేములవాడ నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యాలయాన్ని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావు బుధవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పిసిసి అధికార ప్రతినిధి డా,, రియాజ్ హాజరయ్యారు. వేములవాడ నియోజకవర్గ మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ వేములవాడ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించు కున్నామన్నారు. ఇప్పటి వరకు మండల కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకున్నాం అని, ఇంకా 11 రోజుల సమయం మాత్రమే ఉందన్నారు. బూత్ లెవెల్ కార్యాచరణ ప్రారంభించామని, డోర్ టూ డోర్ ప్రతి గడప తాకి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ,పాంచ్ న్యాయ్ ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తె ఏం చేస్తామని ప్రజలకు చెప్పాలని, బీజేపీ నీ బొంద పెట్టడానికి ఉన్న అవసరాన్ని ప్రజల్లోకి చెప్పాలన్నారు. రిజర్వేషన్లు ఎత్తివేస్తమని అమిత్షా , సంజయ్ చెప్పడం జరిగిందని, బీజేపీ ప్రభుత్వం మళ్ళీ వస్తె అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తారన్నారు.శ్రీ రాముడిని హిందువులం అంత పూజిస్తాం అని, రాముడి నీ పూజిద్దాం బీజేపీనీ తొక్కుదాం అన్నారు. రాముడిని పూజిద్దాం బండి సంజయ్ నీ తొక్కుదాం అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకు పోదామన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో మహిళలకు లక్ష రూపాయలు సంవత్సరానికి నిరుద్యోగులకు లక్ష ఇస్తుందన్నారు. పెట్రోల్ 65 చేస్తామని చెప్పారని, జీఎస్టీ తగ్గిస్తామని చెప్పిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు తెచ్చిందని, సామాజిక న్యాయం*

మిగతా 2లో..

# రాజ్యాంగం రద్దుకు భాజపా కుట్ర

- మోడీ తెలంగాణకు చేసింది గాడిద గుడ్డు
- రిజర్వేషన్లను ప్రశ్నించినందుకే నోటీసులు
- తెలంగాణ మీద గుజరాతీల పెత్తనమేంది
- రిజర్వేషన్లు బలహీన వర్గాలకు అవసరం లేదా
- కోరుట్ల బహిరంగ సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కోరుట్ల ,మే 1 ,ప్రజా జ్యోతి: భారత రాజ్యాంగాన్ని రద్దు చేయ డానికి బిజెపి ప్రభుత్వం 400 సీట్లు అడుగుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన జనజాతర సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈదేశాన్ని అదానీ, అంబానీ, కార్పొరేట్ శక్తులకు అమ్ము తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి మోదీ హయాంలో దళితులు, బలహీన వర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ గెలిపిస్తే బీసీ జనగణన చేసి వారికి న్యాయం చేస్తామని చెప్పారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్

మిగతా 2లో..








## రేవంత్ రెడ్డి...బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ను బద్నాం చేస్తే ఊరుకోం

- లీగల్ చర్యలకు వెనుకాడబోం..
- బీజేపీ సీట్లు గెలిస్తే సీటుకు ఎసరొస్తుందనే సీఎం డ్రామాలు
- రిజర్వేషన్ల రద్దు నాటకం కాంగ్రెస్ కుట్రలో భాగమే..
- 2004 నుండి 14 వరకు కాంగ్రెస్సే అధికారంలో ఉంది కదా.... జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్ రిపోర్టును ఎందుకు బయటపెట్టలేదు?
- 6 గ్యారంటీలపై జనం నిలదీస్తుంటే... చర్చను పక్కదారి పట్టించేందుకే రిజర్వేషన్ల రద్దు డ్రామాలాడుతున్నారు..
- ఎన్ని డ్రామాలాడినా విజయం బీజేపీదే..
- లేఖలు రాసుడు తప్ప వినోద్ చేసిందేమిటి?
- తిట్టడం తప్ప పొన్నం సాధించేదేమిటి?
- రేవంత్ రెడ్డిసహా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డ బండి సంజయ్..

**ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో**

‘తెలంగాణలో ఏ సర్వే చూసినా బీజేపీ గెలుస్తుందని తేల్చడంతో రేవంత్ రెడ్డికి భయం పట్టుకుంది. సీఎం సీటు పోతుం దనే భయంతో ఇష్టమొచ్చినట్లు మాట్లాడు తున్నరు. బీజేపీని, ఆర్ఎస్ఎస్ ను హేళన చేసేలా మాట్లాడుతున్నడు. ఇకపై మా పార్టీని, ఆర్ఎస్ఎస్ ను బదనాం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. లీగల్ చర్యలకు వెనుకాడబోమని రేవంత్ రెడ్డిని హెచ్చరి స్తున్నాం’’అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ వార్నింగ్ ఇచ్చారు. ‘‘రిజర్వేషన్ల రద్దు కోసమే 2000 సంవత్సరంలో జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్ ను బీజేపీ ప్రభుత్వం

మిగతా 2లో..

# రాజ్యాంగం రద్దుకు భాజపా కుట్ర

మొదటిపేజీ తరువాయి..

కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. అందుకే 400 సీట్లు కావాలని బీజేపీ అడుగుతోందని దుయ్యబట్టారు. బీజేపీని ప్రశ్నిస్తే మోదీ, అమిత్ షా తనపై కేసు పెట్టారన్నారు. ఢిల్లీ పోలీసులను ఉపయోగించి మనల్ని భయపెట్టాలని చూస్తున్నారని పేర్కొన్నారు. కేసులకు రేవంత్ రెడ్డి భయపడడని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటే రిజర్వేషన్లను రుద్దు చేయడమేనా అని ప్రశ్నించారు. తెలంగాణకు నీళ్లు ఇవ్వరు, నిధులు ఇవ్వని వారు నేడు ఓట్లు ఎలా అడుగుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల త్యాగాలు, పోరాటాల వలనే తెలంగాణ ఏర్పడిందనీ అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికలు ప్రత్యేక పరిస్థితులలో జరుగుతున్నాయని రాజ్యాంగంలో రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర జరుగుతుందనీ.400 సీట్లు వస్తే రిజర్వేషన్లు ఎత్తేసే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. నేను బిజెపిని ప్రశ్నిస్తే ఢిల్లీలో కేసు పెట్టారనీ ఆరోపించారు తెలంగాణలో బిజెపి నాయకులు లేరా ఢిల్లీలో కేసు ఎందుకు నాపై నమోదు చేశారని రేవంత్ ప్రశ్నించారు. పదేళ్లు కేసీఆర్ భయపెట్టాలని చూశాడు. కేసులు పెట్టినోళ్ళను అధికారంలో లేకుండా చేశాం.గడిచిన 10ఏళ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించలేదని, తెలంగాణకు మోడి ప్రభుత్వం ఇచ్చింది గాడిద గుడ్డేనని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని, ఇందులో భాగంగానే మాజీ మంత్రి స్వర్గీయ రత్నాకర్ రావు, ప్రస్తుత ఎమ్మెల్సీ, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిల సారథ్యంలో కోరుట్లలో పశువైద్య కళాశాల, జగిత్యాల వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని



ఏర్పాటుకు కృషి చేశారన్నారు. కానీ ఈ 10సంవత్సరాల్లో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలతో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. హైదరాబాద్ లోని మెట్రో నిర్మాణానికి, మూసి నది అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు కోరితే మంజూరీ చేయలేదన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 400సీట్లు సాధించి రిజర్వేషన్లను రద్దు చేసి, రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కుట్రపన్నుతుందన్నారు. రాజ్యాంగాన్ని ఎలా మారుస్తారని ప్రశ్నిస్తే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రినైన తనకు ఢిల్లీ పోలీస్ స్టేషన్ లో హాజరు కావాలని హుకూమ్ జారీ చేశారన్నారు. ఈ ఎన్నికలు గుజరాత్ పెత్తనానికి, తెలంగాణ పౌరుషానికి మధ్య జరుగుతున్న పోరు అన్నారు. తన జోలికి వచ్చిన మాజీ సీఎం కేసీఆర్ నే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బొందపెట్టమని, ఎలాంటి కేసులకు తాము భయపడమని, నా ఊరికి వచ్చి నన్నే బెదిరిస్తావా అంటూ ప్రశ్నించారు. తనకు 4కోట్ల తెలంగాణ ప్రజలు అండగా ఉన్నారన్నారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య వంటి మహావీరులు పుట్టిన ప్రాంతమని, నిజాం నవాబ్ కు, రజాకర్లకు పట్టిన గతి మీకు పడుతుందన్నారు. దేశ సంపదను అంబానీ, ఆదానీలకు దోచిపెట్టే యోచనలో మోడి ఉన్నారన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో పసుపుబోర్డు తీసుకువస్తామని చెప్పి బాండ్ పేపర్ రాసిచ్చిన అరవింద్, ఆ పసుపుబోర్డు ఎక్కడ పెట్టారో చెప్పాలన్నారు. జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గ ప్రాంతాలు వ్యవసాయ ఆధారిత ప్రాంతాలని, త్వరలో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభిస్తామన్నారు. ఎన్నో పదవులకు వన్నె తెచ్చిన జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపించి ఢిల్లీ పంపిస్తామని, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా జీవన్ రెడ్డి రైతులకు సేవాలందిస్తారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత మాది..... నిజామాబాద్ ఎంపీగా లక్ష మెజార్టీతో జీవన్ రెడ్డిని గెలిపించే బాధ్యత మీది... అని అన్నారు.

**భారీ బందోబస్తు......**

కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలోని వెటర్నరీ కళాశాల సమీపంలో నిర్వహించిన జనజాతర సభకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండడానికి జగిత్యాల జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అభ్యర్థి టీ.జీవన్ రెడ్డి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే షబ్బీర్ అలీ, మాజీ ఎమ్మెల్యే బాల్కొండ అనీల్, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింరావు, సీనియర్ నాయకులు కృష్ణారావు, కొమిరెడ్డి కరంచంద్, చెన్నమనేని శ్రీనివాస్ రావు, కల్వకుంట్ల సుజిత్ రావు, జే.ఎన్. వెంకట్, పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కొంతం రాజం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఊరుకానొడు వస్తే తరిమికొట్టాలి. రేవంత్ రెడ్డిని జైలులో వెయడానికేనా ప్రధాన మంత్రి ఉద్దేశమా. తెలంగాణ పౌరుషం మాలో ఉంది... భయపడేది లేదు.

**నిజాం, రజాకార్లకు పట్టిన గతే బిజేపికి పట్టింది.**

పదవులకే వన్నె తెచ్చిన వ్యక్తి జీవన్ రెడ్డి. పదవులను అడ్డం పెట్టుకొని జీవన్ రెడ్డి ఎప్పుడూ అక్రమంగా సంపాదించలేదు. నిజామాబాదు ప్రాంతం వారికి అండగా నిలబడడానికే జీవన్ రెడ్డి ఇక్కడి నుంచి పోటి చేస్తున్నారు. కొడంగల్ ఓటమి నాకు లాభం తెస్తే, జీవన్ రెడ్డికి జగిత్యాల ఓటమి లాభం చేకూర్చుంది' అని రేవంత్ పేర్కొన్నారు. రాజ్యాంగం రద్దుకు బీజేపీ చేస్తున్న కుట్రను సాయంత్రం హైదరాబాద్లో విలేకరుల సమావేశంలో వెల్లడిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అభ్యర్థి టీ.జీవన్ రెడ్డి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే షబ్బీర్ అలీ, మాజీ ఎమ్మెల్యే బాల్కొండ అనీల్, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింరావు, సీనియర్ నాయకులు కృష్ణారావు, కొమిరెడ్డి కరంచంద్, చెన్నమనేని శ్రీనివాస్ రావు, కల్వకుంట్ల సుజిత్ రావు, జే.ఎన్. వెంకట్, పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కొంతం రాజం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి...బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ను బద్నాం చేస్తే ఊరుకోం

మొదటిపేజీ తరువాయి..

నియమించిందని, ఆయనిచ్చిన రిపోర్టును కూడా తొక్కి పెట్టారని చెబుతున్న రేవంత్ రెడ్డిని నేనడుగుతున్నా... 2004 నుండి 2014 వరకు కేంద్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్సే కదా.. మరి ఆ రిపోర్టును ఎందుకు బయటపెట్టలేదు? గాడిద పళ్లు తోముకుంటూ కూర్చున్నారా?" అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ లోని కమాన్ చౌరస్తా వద్ద కొద్దిసేపటి క్రితం జరిగిన రోడ్ షోకు వేలాది మంది తరలివచ్చారు. ఈ రోడ్ షోలో కేంద్ర మంత్రి మురుగన్ తోపాటు బండి సంజయ్ పాల్గొని ప్రసంగించారు. బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు. తమిళనాడులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసి పార్టీని విస్తరించిన నాయకుడు మురుగన్. ఆయన సేవలను గుర్తించి ఎంపీ కాకపోయినా దళితుడైన మురగన్ సేవలను గుర్తించి నేరుగా కేంద్ర మంత్రిని చేసిన ఘనత మోదీదే. అలాంటి నాయకుడు కరీంనగర్ కు రావడం చాలా సంతోషంగా ఉంది.కాంగ్రెస్ కు రాముడంటే గజగజ వణుకుతోంది. రాక్షసులు, సైతాన్లు మాత్రమే దేవుడిని చూస్తే వణికి పోతారు. కరీంనగర్ లో దేవుడిని కొలిచే ప్రతి ఒక్కరూ, ప్రతి ఓటర్ ఈనెల 13న జరిగే పోలింగ్ లో ఓటేయాలని కోరుతున్నా. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు డిపాజిట్లు రావు. రెండో స్థానం కోసమే పోటీ పడుతున్నరు. కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నడైనా మీకు కన్పించారా? కష్టాల్లో ఉంటే కనీసం పరామర్శించారా? అలాంటి వ్యక్తికి ఎందుకు ఓటేయాలి? బీఆర్ఎస్ అభ్యర్థి నాన్ లోకల్. 10 ఏళ్లు అధికారంలో ఉన్నా కరీంనగర్ ప్రజలకు చేసిందేమీ లేదు. కేసీఆర్ కుటుంబానికి దోచిపెట్టడం, దాచుకోవడం తప్ప ఆయన సాధించేదేమిటి? మాట్లాడితే లేఖలు రాశాననడం తప్ప చేసిన పోరాటం తప్ప ఇంకోటైనా ఉందా?ఇక్కడున్న మంత్రి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నడు. నన్ను వెధవ అంటూ తిడుతున్నడు..ఆయన విచక్షణకే వదిలేస్తున్నా.. నేను కరీంనగర్ అభివృద్ధి కోసం రూ.12 వేల కోట్లకుపైగా నిధులు తెచ్చిన. ప్రజల పక్షాన పోరాడిన. కష్టాల్లో ఉన్న అన్ని వర్గాలకు అండగా నిలిచిన. మరి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఏం చేశారు? కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం కేంద్రం నిధులొస్తే మూడేళ్లపాటు కేసీఆర్ దొబ్బిపోతే ఎందుకు ప్రశ్నించలేదు? నేను అధికారులను నిలదీసి హెచ్చరిస్తే తప్ప నిధులు జమ చేయలేదు.. కరీంనగర్ ఆర్వోబీ నిర్మాణానికి నిధులివ్వకుండా కేసీఆర్ సతాయిస్తే.. కేంద్రాన్ని ఒప్పించి రూ.154 కోట్ల నిధులు తీసుకొచ్చిన. నన్ను తిడుతున్న పొన్నం, వినోద్ కుమార్ లను అడుగుతున్న... కరీంనగర్ నుండి వరంగల్, ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు జాతీయ రహదారి విస్తరణ పనులకు నిధులెందుకు తీసుకురాలేకపోయారు? ఆ నిధులు నేను తీసుకొచ్చి ప్రధాని చేత పనులకు శ్రీకారం చుడితే.. మీరేం చేసినట్లు? కేంద్రాన్ని ఒప్పించి నిధులు తీసుకొచ్చింది నేను. ప్రజల పక్షాన పోరాడింది నేను. మరి మీరేం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలి. ఇవి దేశ ప్రధానిని నిర్ణయించే ఎన్నికలు.. ఈ దేశం అభివృద్ధి చెందాలంటే, సంక్షేమ పథకాలు అందాలంటే, దేశ రక్షణ కావాలంటే మోదీనే మళ్లీ ప్రధాని కావాలి. ఈ ఎన్నికల్లో ఎన్డీఏకి మోదీ కెప్టెన్. మరి కాంగ్రెస్ కూటమి కెప్టెన్ ఎవరు? నేను ముమ్మాటికీ రాముడి భక్తుడిని. హిందూ ధర్మ రక్షకుడిని. రాముడి వారసుడిని. దేవుడి పేరు చెప్పుకుని బీజేపీ ఓట్లు అడుగుతోందని హేళన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చేస్తుందేమిటి? యాదాద్రి, భద్రాద్రి, జోగులాంబ వద్దకు పోయి దేవుళ్ల మీద ఒట్టేసి రుణమాఫీ చేస్తానని చెప్పడం లేదా? నేనడుగుతున్నా.. పేదల పక్షాన, రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, దళిత, గిరిజనుల కోసం మేం కొట్లాడినం. కానీ కాంగ్రెస్ ఇచ్చిన వంద రోజుల్లో



6 గ్యారంటీలకు మోసపోయి మీరు ఓట్లేస్తే ఏమైంది? ఇవేమీ అమలు చేయని రేవంత్ రెడ్డి నరేంద్రమోదీ గాడిద గుడ్డు కూడా ఇవ్వలేదని హేళన చేస్తున్నారు... మోదీని చూస్తేనే భయపడుతున్నారా? మోదీ ప్రభుత్వం 80 కోట్ల మంది ఉచిత బియ్యం ఇస్తున్నారు. 30 కోట్ల టాయిలెట్లు కట్టించారు. కోట్లాది మందికి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. ఇవన్నీ గాడిద గుడ్డులా కన్పిస్తున్నాయా?రేవంతన్నా...మహిళల అకౌంట్లో నెలనెలా రూ.2500లు వేశావా? గాడిద గుడ్డే కదా? వృద్ధులకు నెలనెలా రూ.4 వేలు ఇచ్చావా? గాడిద గుడ్డు ఇచ్చినవ్. రైతుల అకౌంట్లో రూ.15 వేలు వేస్తానని గాడిద గుడ్డు, గుండు సున్నా చేసినవ్. వడ్లకు రూ.500 బోనస్ అని చెప్పి గాడిద గుడ్డు చూపిస్తున్నవ్. విద్యార్థులకు భరోసా కార్డు ఇవ్వమంటే గాడిద గుడ్డు చూపిస్తున్నవా?... కాంగ్రెస్ ప్లాన్ ప్రకారమే రిజర్వేషన్ల రద్దు పేరుతో ప్రజలను భయపెట్టాలని చూస్తోంది. దళిత, గిరిజన, బీసీలు, అగ్రకుల పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్న ప్రభుత్వం మోదీదే. రిజర్వేషన్లను రద్దు చేయాలనే ఆలోచనే బీజేపీకి లేదు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలు అట్టడుగునున్న పేదలకు చెందాలన్నదే బీజేపీ, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం. మోదీ ప్రభుత్వం ఆ సిద్ధాంతాలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్నరు. రిజర్వేషన్లపై 2002లో జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్ ఇచ్చిన రిపోర్టను తొక్కి పెట్టారని చెబుతున్న రేవంత్ రెడ్డిని నేనడుగుతున్నా... 2004 నుండి 2014 వరకు కేంద్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్సే కదా.. మరి ఆ రిపోర్టును ఎందుకు బయటపెట్టలేదు? రిజర్వేషన్ల రద్దు చేసేందుకే 400 సీట్లు అడుగుతున్నారని రేవంత్ రెడ్డి చెప్పడం చూస్తుంటే నవ్వొస్తుంది. అయ్యా రేవంత్ రెడ్డిగారు... 2019లోనే బీజేపీకి సొంతంగా 303 మంది ఎంపీలున్నరు. ఎన్డీఏతో కలిపి 350 నుండి 400 వరకు సభ్యులున్నరు. నీ ఆరోపణలే నిజమనుకుంటే అప్పుడే చేసే వాళ్లం కదా.... ఇంకెన్నాళ్లు సొల్లు పురాణం, కాకమ్మ కథలు చెబుతారు? లేనిది ఉన్నట్లు చూపి ప్రజలను నమ్మించేందుకు రేవంత్ రెడ్డి పాడుతున్న పాట్లను చూస్తే జాలేస్తోంది. పాపం తెలంగాణలో ఏ సర్వే రిపోర్టులను చూసినా బీజేపీ గెలుస్తుందని చెబుతున్నయ్. రేవంత్ రెడ్డి చేయించుకున్న ఇంటెలిజెన్స్ రిపోర్టులు కూడా ఇవే చెబుతున్నయ్. కాంగ్రెస్ కు మెజారిటీ సీట్లు రాకపోతే.. సీఎం సీటుకే ఎసరొచ్చే ప్రమాదముందని కూడా హెచ్చరిస్తున్నయ్. ఆ సీటును కాపాడుకునేందుకు నానా కష్టాలు పడుతున్నడు. మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేబితే... జనం భయపడిపోతారని, బీజేపీకి ఓటు వేయరనే భావనతో నమ్మించే ప్రయత్నం చేస్తున్నడు.. జనం ఆయన మాటలను, కాంగ్రెస్ ను అసలే నమ్మడం లేదు. ఎందుకంటే ఇచ్చిన మాట తప్పిన పార్టీ కాంగ్రెస్. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ప్రజలను నిండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వస్తుండటం, ఎక్కడికక్కడ నిలదీస్తుండటంతో... రిజర్వేషన్ల రద్దు డ్రామాను స్టార్ట్ చేసిండు.. ఆయన ఎన్ని కథలు చెప్పినా జనం నమ్మరు.. ఎందుకంటే మోదీ బతికున్నంత వరకు రిజర్వేషన్లను కొనసాగిస్తారు. ఇది బీజేపీ మాట.. ఇది మోదీ గ్యారంటీ.. తెలంగాణలో ఏ సర్వే చూసినా బీజేపీ గెలుస్తుందని తేల్చడంతో రేవంత్ రెడ్డికి భయం పట్టుకుంది. సీఎం సీటు పోతుందనే భయంతో ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నరు. బీజేపీని, ఆర్ఎస్ఎస్ ను హేళన చేసేలా మాట్లాడుతున్నడు. ఇకపై మా పార్టీని, ఆర్ఎస్ఎస్ ను బదనాం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. లీగల్ చర్యలకు వెనుకాడబోం. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై దేశమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఇక్కడి నుండి పోటీ చేస్తున్న మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల చరిత్రను బేరీజు వేయండి. వాళ్లు గెలిస్తే వందల కోట్ల నుండి వేల కోట్లు సంపాదిస్తారు. ప్రజల కోసం పోరాడిన నాపై వందల కేసులున్నయ్. నన్ను గెలిపిస్తే మీకోసం వేల కేసులు పెట్టినా, జైలుకు పోవడానికైనా సిద్ధపడతా. దేశమంతా కరీంనగర్ లో బండి సంజయ్ ఎంత మెజారిటీతో గెలిపిస్తారనే చర్చ జరుగుతోంది. మీరు ఓటేస్తే నేను ఎంపీగా మోదీకి ఓటేసి ప్రధానిగా ఎన్నుకునే అవకాశం కల్పించండి. మోదీతోనే దేశ రక్షణ సాధ్యం. ఈ విషయాన్ని ఏ జవాన్ ను అడిగినా చెబుతారు.. మన దేశంపై బాంబు వేయాలనే ఆలోచన వస్తేనే టెర్రరిస్టులను కాల్చి చంపుతారనే భయాన్ని కలిగించిన ఘనత మోదీదే. బీజేపీ ప్రభుత్వం లేకపోతే దేశం కుక్కలు చింపిన విస్తరిలా మారే ప్రమాదముంది.



## పేదల సంక్షేమం-కాంగ్రెస్ తో సాధ్యం

కొడిమ్యాల,మే 01,(ప్రజాజ్యోతి):పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ ఉపాధిహామీ పథకం ప్రవేశపెట్టిందని మండల కాంగ్రెస్ నాయకులున్నారు.మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు.పేదల సంక్షేమం కోసమే ఆనాడు కాంగ్రెస్ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టిందని,పేదల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.ఈ సందర్భంగా ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందించడం జరిగింది.ప్రచారం లో మండల కాంగ్రెస్ అద్యక్షుడు చిలివేరి నారాయణ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి,నాయకులు కిషన్ రెడ్డి, కంచర్ల రవి,సురుగు శ్రీనివాస్,ఎలగుర్తి రవి,యువజన నాయ కులు రంజిత్, వంశీ, కళ్యాణ్, సన్నీ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సమస్యలను పరిష్కరించే అభ్యర్థికే మా మద్దతు

**బీసీ సంఘాల జెఏసి**



ప్రజాజ్యోతి,కరీంనగర్: బీసీ సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థికే పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతు ఇస్తామని బీసీ సంఘాల జెఏసి నాయకులు తెలిపారు. బుధవారం కరీంనగర్ లోని ఒక హోటల్లో బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకుడు రాచమల్ల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వివిధ బీసీ సంఘాల నాయకుల సమావేశంలో బీసీ సంఘాల జెఏసి సీనియర్ నాయకుడు కేశిపెద్ది శ్రీధర్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని అలాగే రాష్ట్ర మరియు దేశంలోని ఓబీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థికే మా మద్దతు ఉంటుందని అన్నారు.కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అలాగే మహిళా బిల్లులో బీసీ మహిళా కోటా స్పష్టంగా పొందుపరచాలని అన్నారు.బీసీ కులగనన చేపట్టి చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల ఏర్పాటుకు మద్దతు తెలిపే అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి , రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## మేడే జెండాను ఎగరవేసిన కార్మికులు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో మున్సిపల్ ఆవరణలో మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మేడే ను పురస్కరించుకొని మేడే జెండాను కార్మిక సంఘం సభ్యులు ఎగరవేశారు. అనంతరం కార్మిక సంఘ నాయకులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బల్ల లక్ష్మణ్ మున్సిపల్ అధికారులు సానిటేషన్ ఇన్స్పెక్టర్ రత్నాకర్, అక్షయ్ కుమార్, ముజీబ్, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు ఎండి మౌలానా, అధ్యక్షులు ఉస్మాన్ ,ఆలీ, మధుర, అమ్మ తాండ్ర సుమన్ శ్రీకాంత్ నరసయ్య అశోక్, శ్రీనివాస్ లతో పాటు కార్మికులు పాల్గొన్నారు.




## పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి 135

# అత్యధిక 10 జి.పి.ఏ లతో అల్ఫోర్స్ జయకేతనం

ప్రజాజ్యోతి,కరీంనగర్: అత్యుత్తమ భోధన ద్వారా అగ్రశేణిలో ఫలితాలను సాధించవచ్చని మరియు ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా॥ వి. నరేందర్రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో 10వ తరగతి ఫలితాలలో అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ 10 జి.పి.ఏ. లు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి విజయోత్సవ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్కు చెందిన అత్యధిక 135 మంది విద్యార్థులు 10 జి.పి.ఏ లను సాధించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ జిల్లాలో అగ్రగామిగా కొనసాగటం చాలా స్ఫూర్తిదాయకమని తెలుపుతూ మరియు అత్యుత్తమ ఫలితాలకు అల్ఫోర్స్ నిర్వచనమని చెప్పారు. 139 మంది విద్యార్థులు 9.8 జి.పి.ఏ సాధించారని మరియు 113 మంది విద్యార్థులు 9.7 జి.పి.ఏలను సాధించారని తెలిపారు. 1140 మంది విద్యార్థులకు గాను 747 మంది విద్యార్థులు 9 జి.పి.ఏ ఆపై మార్కులు సాధించడం విశేషం. ఇటీవల కాలంలో ప్రకటించిన ఇంటర్ మరియు ఐఐటి–జెఇఇ (మెయిన్) ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ మార్కులను మరియు వివిధ విభాగాల్లో ప్రశంసనీయ ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారని చెప్పారు.అత్యధిక స్థాయిలో 10 జి.పి.ఏ లు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు విజేతలందరికి పుష్ప గుచ్చాలను అందజేసి మరియు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని అకాక్షించారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు మరియు విజయపరంపరను కొనసాగించడానికై ఆహార్నిశలు కృషిచేస్తున్న ఉపాధ్యాయులకు మరియు





సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు జిల్లా విద్యార్థుల సమస్యలను వివరించిన జెట్టి నరేంద్ర

మెట్ పల్లి ప్రతినిధి మే 01 ( ప్రజా జ్యోతి) :మండలంలోని చౌలామంది గ్రామంలో బుధవారం జరిగే సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు మంత్రి శ్రీధర్ బాబు ముందుగా వచ్చి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు జెట్టి నరేంద్ర మంత్రి శ్రీధర్ బాబుతో జిల్లాలోని విద్యార్థుల ఇంటర్, డిగ్రీ విద్యార్థుల యొక్క ఫీజు రియంబర్స్మెంట్ సమస్యల గురించి వివరించారు. అలాగే జిల్లాలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లి తండ్రులు పేదరికంతో ఫీజులు కట్టలేక పోతే విద్యార్థులను బయటకు పంపిన ఘటన గురించి వారితో వివరించారు. ఇలా విద్యార్థులతో కటువుగా ప్రవర్తించడం మానిపించాలని కోరారు. ఈ సమస్యపై జిల్లా అధికారి



డీఈఓ కి ఫిర్యాదులు చేసినప్పటికీ ఏలాంటి చర్యలు తీసుకోలేదని, వారు కూడా ప్రైవేట్ విద్యా సంస్థలతో కుమ్మక్కై వారి మామూళ్లకు తలొగ్గి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు, డిఈఓ పై కూడా కఠిన చర్యలు తీసుకోవాలనివిన్నవించారు. అలాగె జిల్లా లోని విద్య సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని,నాణ్యమైన విద్యను అందిస్తే నేటి బాలలే రేపటి పౌరులు అని నరేంద్ర అన్నారు. ఇట్టి విషయంపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి పార్లమెంటు ఎన్నికల తర్వాత ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకువెళ్లి ఫీజు రీయింబర్స్మెంట్ వచ్చేలా చేస్తానని, అలాగే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తానని విద్యార్థులను ఇబ్బంది పెట్టిన సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల సమస్యల గురించి చక్కగా వివరించినందుకు జరుగుతున్న పలు విషయాలను తెలియజేసినందుకు గాను మంత్రి శ్రీధర్ బాబు నరేంద్ర నీ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి , కల్వకుంట్ల సుజిత్ రావు, గద్దల భరత్, కోరే రాజకుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక నేరాలపై ప్రజలు అప్రమతంగా ఉండాలి

**మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ కంచె ప్రసాద్**

మెట్ పల్లి ప్రతినిధి మే 01 ( ప్రజా జ్యోతి) : నేటి ఆధునిక సమాజంలో జరుగుతున్న కొత్తరకం నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, ఇంచార్జి సీనియర్ సివిల్ జడ్జి కంచె ప్రసాద్ అన్నారు. మేడే సందర్భంగా బుధవారం మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకి టెక్నాలజీ పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో టెక్నాలజీ, సైబర్ నేరల్లోమోసపోయి, నష్టపోకముందే అలాంటి నేరాలు, సంఘటనల పట్ల మనమంతా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈనాటి కార్మికులు మారుతూ మధ్యతరగతి ప్రజలు సెల్ ఫోన్ ల ద్వారా జరిగే నేరలకి దూరంగా ఉండాలన్నారు. కార్మికులకు ఈనాడు అనేక చట్టాలతో పాటు కోర్టులు,న్యాయధికారులు కూడా అండగా ఉన్నారని, లీగల్ సర్వీస్ సేవల్ని ప్రజలు, బాధితులు వినియోగించుకోవాలని కోరారు.ఈసమావేశంలోసబ్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.మురళి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు ఎల్కుల రాంబాబు, సంయుక్త కార్యదర్శి రాంపల్లి జగన్, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, బద్దం లక్ష్మారెడ్డి, జిల్లా వెంకటేశ్వర్లు, కోటగిరి




వెంకటస్వామి, ఏలేటి రాంరెడ్డి, కాజీపేట స్రవంతి, ఒజ్జెల శ్రీనివాస్, రోజా, బక్కురి రమేష్, జేడీ సుధాకర్, ఉడుత ప్రశాంత్, కొల అశోక్ గౌడ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సారథ్యంలో అగ్రరాజ్యాంగ భారత్

**కర్ణాటక స్టేట్ కమిటీ మెంబర్ లత**

కొడిమ్యాల,మే 01,(ప్రజాజ్యోతి):బిజెపికి మద్దతుగా ప్రజలంతా కలిసి ఓటు వేసి నరేంద్ర మోడీని మూడోసారి దేశ ప్రధానిగా ఎన్నుకోవాలని దక్షిణ భారత స్వావాలంభి మెంబర్,కర్ణాటక స్టేట్ కమిటీ మెంబర్ లత అన్నారు.మండల కేంద్రంలో బుదవారం రోజున స్థానిక మహిళా మోర్చ అధ్యక్షురాలు అంకం పద్మ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ కి మద్దతుగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె స్థానిక మహిళలతో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు,అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ దేశాన్ని గతంలో



పాలించిన పార్టీలు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసాయని,కేవలం పది సంవత్సరాల కాలంలో మోడీ భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలిపారని,ప్రజలు ఆలోచించి మోడీని మూడోసారి దేశ ప్రధాని అయ్యేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజేశం, నరేష్, మహేందర్, చిరంజీవి, భూమేష్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రంగు మనిషి గౌడ్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

మెట్ పల్లి ప్రతినిధి మే 01( ప్రజా జ్యోతి ) : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 470మార్కులకు గాను 466 మార్కులు అత్యధికంగా సాధించి స్టేట్ రెండో ర్యాంకు సంపాదించినందుకుగాను మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన రంగు మనిష్ గౌడ్ ను బుధవారం కోరుట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ అత్యధిక మార్కులు సంపాదించి నందుకు గాను మనిషి గౌడ్ ను అభి నందించారు. ఇందులో భాగంగా మనీష్ గౌడ్ తల్లిదండ్రులు, తాత రంగు సత్యనారాయణ గౌడ్, రంగు సాగరిక, రంగు రామగౌడ్ లు మనీష్ గౌడ్ కు ఆశీర్వాదాలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రేగుంట గ్రామ పుర ప్రముకులు మల్లాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో వివేకానంద విద్యానికేతన్ ప్రభంజనం




మెట్ పల్లి ప్రతినిధి మే 01 ( ప్రజా జ్యోతి) : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 2023-24 విద్యా స ంవ త ్సర ం ఫలితాల్లో మెట్ పల్లి పట్టణంలోని వివేకా నంద విద్యానికేతన్ ప్రభంజనం సృష్టించింది. వివేకానంద విద్యానికేతన్ పాఠశా లలో పదో తరగతి కి చెందిన 68 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయగా జి పి ఏ 10.10 నీ 9 మంది విద్యార్థులు సాధించి విజయకేతనం ఎగరవేశారు. ఏడుగురు విద్యార్థులు జి పి ఏ 9.8, ఏడుగురు విద్యార్థులు,జి పి ఏ 9.7, 5 విద్యార్థులు జి పి ఏ 9.5 సాధించారు వీరిని,వీరి తల్లిదండ్రులను పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీహరి కరస్పాండెంట్ తో పాటు వేణుగోపాల్, ఉపాధ్యాయ బృందం కరుణాకర్, సంధ్య, నటరాజ్, లక్ష్మణ్, రాందాస్, ప్రవీణ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## అల్లకట్టు సత్యనారాయణకు 2024 అంతర్జాతీయ కళా సాహిత్య సమ్మాన్ అవార్డు

మెట్ పల్లి ప్రతినిధి మే 01 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన హింది ఉపాధ్యాయులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టీ ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు, మున్షీ ప్రేమ్ చంద్ సమ్మాన్, అఖిల భారతీయ కావ్య శిరోమణి సమ్మాన్, సోషల్ ప్రైడ్ అవార్డు, అంతర్జాతీయ హింది గౌరవ సమ్మాన్, గురు రత్న సమ్మాన్, గ్రీన్ యొద్ధ సమ్మాన్, గ్లోబల్ పీస్ ఎర్త్ సమ్మాన్, కబీర్ సమ్మాన్, అంతర్జాతీయ యోగ గౌరవ సమ్మాన్, హర్ట్ ఫుల్ టీచర్ వివిధ అవార్డు లు పొందిన అల్లకట్టు సత్యనారాయణ కు బుధవారం శ్రీ సత్య ఇందిరా ఫౌండేషన్ జైపూర్ సంస్థ ద్వారా వివిధ సేవలకు గాను "అంతర్జాతీయ కళా సాహిత్య సమ్మన్ అవార్డు 2024 "గాను తెలంగాణా రాష్ట్రము నుండి పొందారు.ఈ సందర్భంగా సత్య నారాయణ కు పలువురు బంధు మిత్రులు,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.






# చేనేత కార్మికుల కోసం విజన్ డాక్యుమెంటరీ

**వృత్తితో పాటు వ్యాపారంలోనూ పద్మశాలీలకు అవకాశం**
**సిరిసిల్ల సొసైటీతో హైదరాబాదులో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు కృషి**
**వస్త్రవిహార్ లాంటి పేరుతో నామకరణం చేసే యోచన**
**వారణాసి టెక్ టైల్స్ మాదిరిగా సిరిసిల్లలో టెక్ టైల్స్ ఎక్స్టెన్షన్ సెంటర్**
**విలేకరుల సమావేశంలో ఎంపీ అభ్యర్థి వెలిచాల**



రాజన్న సిరిసిల్ల, మే 1, (ప్రజాజ్యోతి): చేనేత కార్మికుల సంక్షేమం కోసం, వారిని ఆర్థికంగా బలపరిచే యోజనతో ఒక విజినరీ డాక్యుమెంట్ ను రూపొందించనున్నట్లు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ప్రకటించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేందర్ రావు మాట్లాడారు. మే డే సందర్భంగా చేనేత సోదరులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తన ప్రస్థానం యూత్ కాంగ్రెస్ నుంచి ప్రారంభమైందని, కార్మిక సంఘాలతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ నుండి సిద్దిపేట వరకు రైల్వే లైన్ తీసుకొచ్చిన కేటీఆర్, సిరిసిల్ల కరీంనగర్ ను ఎందుకు విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఎంపీగా గెలిచిన అనంతరం కరీంనగర్ వరకు రైల్వే లైను పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. టెన్త్ ఫెయిల్ అయిన బండి సంజయ్ స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రబుద్ధుడు అని ఏద్దేవా చేశారు. టీచర్లు ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో పనిచేయరు అనే కనీస జ్ఞానం లేని దద్దమ్మ అని ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో వచ్చిన 25 కోట్ల ఎంపీ లాడ్స్ నిధులలో కేవలం ఐదు కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిన వద్దామను ఓడించాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజలపై ఉందని సూచించారు. కేటీఆర్ వినోద్ కుమార్ లు వలస పక్షులని, వేరే ప్రాంతవాసులకు ఇక్కడ ఏంటని ప్రశ్నించారు. ఇక హిందూయిజం, శ్రీరాముని ముందు పెట్టి ప్రజల మనోభావాలతో బిజెపి చెలగాటమాడుతుందని అంతర్యాలు సృష్టించి ఓట్ల రూపంలో లబ్ధి పొందేందుకు చూస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి రాగానే కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం శ్రామిక్ న్యాయ్ పథకం ద్వారా హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా, ఉపాధి హామీ కూలీలకు 400 భృతి తదితర సదుపాయలను కనిపిస్తుందని పేర్కొన్నారు. సిరిసిల్ల నియోజకవర్గానికి సంబంధించి బట్టల వ్యాపారంలో నైపుణ్యం కలిగి ఉన్న పద్మశాలిల కోసం హైదరాబాద్ శిల్పారామం మాదిరిగా రెండెకరాల స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి ఒప్పిస్తానని హామీ ఇచ్చారు. వస్త్రవిహార్ లాంటి ఐదు పేర్లు తన దృష్టిలో ఉన్నాయని, వాటిలో ఏదో ఒక పేరుతో సిరిసిల్ల సొసైటీ చేనేత కార్మికులకు ఉచితంగా బిల్డింగ్ ఏర్పాటు చేసి అందులో షాపింగ్ కాంప్లెక్స్ ను తెరిచి వారికి అందుబాటులోకి తెచ్చే యోచన చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ ఉద్దేశం ద్వారా చేనేత కార్మికులు ఆర్థికంగా బలపడి, చాలామందికి ఉపాధి కూడా కల్పించే అవకాశం దక్కుతుందన్నారు. అలాగే వారణాసి టెక్స్ టైల్స్ మాదిరిగా సిరిసిల్లలో ఎక్స్టెన్షన్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# గడ్డం వంశీకృష్ణ కే మున్నూరు కాపు సంఘం మహాసభ మద్దతు

మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కే మా మద్దతు అని మున్నూరు కాపు సంఘం మహాసభ జిల్లా కన్వీనర్ ఇనుముల సతీష్, తెలంగాణ మున్నూరు కాపు సంఘం డివిజన్ కో ఆర్డినేటర్ ఆకుల కిరణ్ లు పేర్కొన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో మున్నూరు కాపు సంఘం మహాసభ నాయకులు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దపెల్లి పార్లమెంటు నియోజకవర్గం లో ఉన్నటువంటి మున్నూరు కాపుల మద్దతు గడ్డం వంశీకృష్ణకు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. గడ్డం వంశీకృష్ణకు మున్నూరు కాపులకు విడదీయరాని సంబంధం ఉందని, మున్నూరు కాపుల ఆడబిడ్డ రోషినిని గడ్డం వంశీకృష్ణ వివాహం చేసుకున్నారని, పారిశ్రామికవేత్త యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తే మున్నూరు కాపులు అభివృద్ధి చెందుతారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలోని మున్నూరు కాపు సంఘం నాయకులు, మున్నూరు కాపు ప్రజలు వంశీకృష్ణకు మద్దతు పలికి హస్తం గుర్తుకు ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మున్నూరు కాపు సంఘం మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ సూచనల మేరకు గడ్డం వంశీకృష్ణకు మద్దతిస్తున్నామన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో గతంలో గడ్డం వెంకటస్వామి, ఆయన తనయుడు గడ్డం వివేక్ వెంకటస్వామి ఎంపీగా విశేషమైన సేవలు అందించారని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుస్తున్నటువంటి గడ్డం వంశీ కృష్ణ వివేక్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అండతో గడ్డం వంశీకృష్ణ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు కొట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు
# మహిళా సాధికారతపై అవగాహన





**ఎండాకాలం దృష్ట్యా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు పంపిణీ**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే-1: పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో బుధవారం ఉపాధి హామీ కూలీలతో మహిళా సాధికారిత, గ్రామాభివృద్ధి కొరకై ప్రతి ఒక్కరూ తోడ్పడాలని మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిటరసి ఎస్.సంధ్య అన్నారు. మహిళా సాధికారత కేంద్రం కో-ఆర్డినేటర్ దయా అరుణ, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిటరసి ఎస్.సంధ్య మాట్లాడుతూ, మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత, సైబర్ నేరాల పైన అవగాహన కలిగి ఉండాలని, అలాగే బాలికల చదువు ప్రాముఖ్యత, బాల్య వివాహాల నిషేధం గురించి వివరిస్తూ, పని ప్రదేశాలల్లో మహిళలపై హింస, దాడులు జరిగినప్పుడు సంప్రదించవలసిన హెల్ప్ లైన్, టోల్ ఫ్రీ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్, వయోవృద్ధులు, వికలాంగుల సంరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లబ్ధి, బీమా పథకాలపైన అవగాహన కల్పిస్తూ వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఎండాకాలం దృష్ట్యా ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, ఉపాధి హామీ కూలీలకు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సి.హెచ్.శ్రీదర్, ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్, అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం మొక్కలు దగ్ధం



కథలాపూర్, మే 1 ( ప్రజాజ్యోతి ) : మండల పరిధి లోని కథలాపూర్- వేములవాడ ప్రధాన ప్రక్కన పోసానిపేట గ్రామ శివారులోని రోడ్డు వెంట నాలుగేళ్ల క్రితం హరితహారం పథకంలో భాగంగా విరివిగా మొక్కలు నాటారు. అవి ప్రస్తుతం ఏపుగా పెరిగాయి. బుధవారం ఆ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి అక్కడ చెత్తకు నిప్పంటించడంతో.. మంటలు హరితహారం మొక్కల వరకు వ్యాపించాయి. దాంతో నాలుగేళ్లుగా పెంచిన హరితహారం మొక్కలు కాలిపోయాయి. అదే విధంగా పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు మంటలు వ్యాపిస్తే పెను ప్రమాదమే సంభవించే అవకాశాలు లేకపోలేదు. పల్లెల్లో, పట్టణాల్లో వనాలు పెంచి ఆరోగ్యంతో పాటు, ఆహ్లాదాన్ని పెంచి, పంచడం కోసం నాటిన మొక్కల సంరక్షణ పట్ల స్థానిక అధికారులు వాటిని రక్షించడం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ లక్ష్యాలను నీరుగార్చుతుండడంతో ప్రజాధనం వృధా అవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పచ్చదనంతో నిండిపోయి చూడ ముచ్చటగా ఉండాల్సిన రోడ్లు వెలవెలబోతూన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ ఘటనకు సంబంధించి నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవాలని హరితహారంలో నాటిన మొక్కలకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.



## ఉపాధి హామీ కూలీలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన

**జెండర్ స్పెషలిస్ట్ స్వప్న**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే-1: సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో బుధవారం ఉపాది హామీ కూలీలకు మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మహిళా హక్కులు, చట్టాలు, ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ, బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మహిళా సంరక్షణ, అత్యవసర సమయాలలో సంప్రదించవలసిన హెల్ప్ లైన్ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, లింగ వివక్షత, పి.సి & పి.ఎన్.డి.టి చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం, పిల్లల సంరక్షణ కొరకు ఏర్పాటు చేసిన పోక్సో చట్టాలపైఅవగాహన కల్పించారు. అదేవిధంగా మహిళలకు లబ్ధి చేకూరే లేబర్ కార్డు, సుకన్య సమృద్ధి యోజన వంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమాద బీమా పథకాల గురించి వివరించారు. అనంతరం కులీలతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ శారద, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## జన జాతర సభ స్థలిని పరిశీలించిన వెలిచాల



రాజన్న సిరిసిల్ల, మే 1, (ప్రజాజ్యోతి): ఈనెల 3న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగే జన జాతర సభాస్థలిని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు బుధవారం సందర్శించారు. సభ సందర్భంగా గ్రౌండ్ లో జరుగుతున్న ఏర్పాట్లను, హెలిప్యాడ్ ను సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి పరిశీలించారు.

## చికాకో అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడమే మేడే

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 1: చికాకు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడమే మేడే అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మంద రాజేందర్ సిఐటియు మండల అధ్యక్షుడు అంబాల లక్ష్మణ్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో 138వ మేడే కార్యక్రమాన్ని బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు ప్రధాన కూడలిలో భారీ ర్యాలీ నిర్వహించారు సీఐటీయూ జండా ఎగరవేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు కోశాధికారి చెప్పాలా మహేష్ ఉపాధ్యక్షుడు కలవేని గట్టయ్య సిఐటియు నాయకులు రామస్వామి మధులయ్య అంబటి రామస్వామి లత రవి లక్ష్మీనరసు రాజేందర్ ఎండి గౌస్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు



# పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కు పకడ్బందీగా ఏర్పాట్లు

**ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి**
**మే 3 నుంచి 8 వరకు పోలింగ్ ప్రక్రియ**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలలో ఏర్పాట్ల పరిశీలన**





ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో: పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోనేలా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కోసం కరీంనగర్ లోని జ్యోతి నగర్ సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలలో కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల మూడవ తేదీ నుంచి 8వ తేదీ వరకు అర్హులైన ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాన్ని కరీంనగర్లోని సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న కరీంనగర్, చొప్పదండి, హుజురాబాద్, మానకొండూర్, నియోజకవర్గాల్లోని అర్హులైన ఉద్యోగులందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎండలు మండిపోతున్న నేపథ్యంలో నీడ వసతి, తాగునీరు సౌకర్యం కల్పించాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. పోలింగ్ సందర్భంగా క్యాటగిరీ వైజ్ గా పోస్టల్ బ్యాలెట్స్ ను బండల్స్ గా చుట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కౌంటింగ్ చేసే సమయంలో ఇబ్బందులు ఎదురు కాకుండా చూసుకోవాలని తెలిపారు. ఎలాంటి సమస్యలు రాకుండా జాగ్రత్తగా తగిన ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. ఉద్యోగులందరికీ ఆయా నియోజకవర్గాల వారీగా అధికారులు సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి తప్పిదాలు లెత్తకుండా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఆర్డీవో కే మహేశ్వర్, పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్, కరీంనగర్ రూరల్, అర్బన్ తహసీల్దార్లు నవీన్ కుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# 60 ఏళ్ల పాలనలో కార్మికుల కోసం కాంగ్రెస్ ఎన్నో చట్టాలను తెచ్చింది

**మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకొస్తే మంచి కార్యక్రమాలు చేసుకోవచ్చు**
**కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు**
**సిరిసిల్లలో వాడ వాడ ప్రచారం, అంబేద్కర్ సెంటర్ లో మీటింగ్ లో ప్రసంగం**

రాజన్న సిరిసిల్ల, మే 1, (ప్రజాజ్యోతి): నిరంతరం కష్టపడుతూ జీవనం కొనసాగిస్తున్న కార్మిక సోదర సోదరీమణులకు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాలా రాజేంద్ర రావు మే డే శుభాకాంక్షలు

తెలిపారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సిరిసిల్ల పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లతో కలిసి వాడవాడ కలియ తిరుగుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లో వెలిచాల రాజేంద్ర రావు మాట్లాడుతూ 1886లో శ్రామికులు తమ రక్షణ కోసం పోరాటం చేసి మే 1న కార్మిక దినాన్ని సాధించుకున్నారని తెలిపారు. నాటి నుండి ప్రపంచవ్యాప్తంగా మే 1వ తేదీన కార్మిక దినోత్సవం నిర్వహించుకుంటామని, 60 ఏళ్ల పాటు కార్మికుల కోసం ఎన్నో చట్టాలు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పాలకులకే దక్కుతుందన్నారు. 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ను గెలిపిస్తే భావి భారత ప్రధాని రాహుల్ గాంధీని నేతృత్వంలో స్వామి అనే పథకాన్ని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పెట్టిందని, తద్వారా మనకు కావాల్సిన సదుపాయాలు కల్పనకు కాంగ్రెస్ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇక సిరిసిల్ల నేత కార్మికుల కోసం తాను ఒక ఆలోచన చేశానని, మంత్రి పొన్నం, కార్మిక సంఘం స్థానిక నేతలుతో ఆలోచనలను చర్చించి ప్రకటిస్తానని



తెలిపారు. తన ఆలోచన అమలుపరిస్తే కార్మికులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజేందర్ రావు వెంట రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కెసిఆర్ ఎన్ని బస్సు యాత్రలు చేసిన బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితమే

**నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సజ్జద్**

జమ్మికుంట,మే1 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎన్ని బస్సు యాత్రలు చేసిన ఈ పార్లమెంటు ఎన్నికలతో టిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుందని హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహ్మద్ సజ్జత్ అన్నారు..జమ్మికుంట పట్టణంలో బుధవారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహమ్మద్ సజ్జద్ మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాల కాలంలో మీరు చేసిన అభివృద్ధి ఏదీ లేదు అని, మళ్లీ ఈనాడు ఒక దొంగ డ్రామా వేసుకొని బస్సు యాత్రల పేరిట ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడగడానికి వస్తున్నాప్పటికి, మీరు ఎన్ని డ్రామాలు వేసిన మిమ్మల్ని ప్రజలు ఎప్పుడో తిరస్కరించారని అన్నారు.. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు అభివృద్ధి చేయక పోవడమే కాకుండా కొన్ని వేల కోట్ల రూపాయలు మ ఎమ్మెల్యేలకు, మంత్రులకు, మీ సొంత లాభాల కోసం ఖజానాలను నింపుకున్నారని మండిపడ్డారు.. ఉద్యమ సమయంలో విద్యార్థులను వాడుకొని స్వరాష్ట్రం వచ్చాక



ప్రజలకు,నిరుద్యోగులకు ఇబ్బందులు జరుగుతున్నాయని మీడియా తరపున వేడుకున్న కూడా ఎలాంటి స్పందన లేకుండా కేవలం ఫామ్ హౌస్ కి మాత్రమే పరిమితమై ప్రజల ఇబ్బందులను పక్కనపెట్టి మీ దొంగ పాలనను నడిపించారని అన్నారు.. అందుకే ఇన్ని సంవత్సరాల మీ పాలనలో అభివృద్ధి అంత శూన్యమే అన్నారు.. ఈ లోక్ సభ ఎన్నికలలో మీయొక్క పార్టీ కూడా గుండు సున్నా అయితదని హెచ్చరించారు.. ఇప్పుడు ఓట్లు అడిగే అర్హత కేసీఆర్ కి లేదని ఆయన మండి పడ్డారు.

# సిరిసేడు లో ఘనంగా కార్మికుల దినోత్సవ వేడుకలు

జమ్మికుంట, మే1( ప్రజా జ్యోతి): మేడే సందర్భంగా కార్మిక దినోత్సవాన్ని ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో ముదిరాజ్ కార్యాలయం దగ్గర హమాలీ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్ట చిన్న కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు ఆధ్వర్యంలో పిఎసిఎస్ చైర్మన్ కళ్ళెం సత్యనారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్ బుర్ర రమేష్,పిఎసిఎస్ సి ఈ ఓ పర్కాల శ్రీనివాస్, హమాలి సంఘ సభ్యులు కొబ్బరికాయలు కొట్టి స్వీట్లు పంపిణీ చేశారు..అనంతరం హమాలి సంఘ అధ్యక్షుడు పుట్ట కుమారస్వామి మేడే జెండా ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా హమాలి సంఘం సభ్యులు వారి ఐక్యతను



పెంపొందించే అంశాలపై, కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ఏ విధంగా పరిష్కరించుకోవాలో చర్చించుకున్నారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ధర్మారం ప్రశాంత్,కోశాధికారి ఒద్దుల అర్జున్,రెడ్డి సారంగం,పుట్ట శివ,పుట్ట చేరాలు,పుట్ట లింగయ్య,ఉప్పు దుర్గయ్య,సంపత్, రమేష్,రాములు,చంద్రమౌళి,తిరుపతి, హమాలి కార్మికులు పాల్గొన్నారు.

## మంథని సబ్ స్టేషన్ లో ఫీడర్ బ్రేకర్ సిటీ బ్లాస్ట్



థని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : మంథని సబ్ స్టేషన్ పరిధిలోని 33/11 కెవి ఎస్ఎస్ లో కాకర్లపల్లి ఫీడర్ బ్రేకర్ సిటీ బ్లాస్ట్ కావడంతో విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. ఫీడర్ బ్రేకర్ సిటీ మంటలను గమనించిన విద్యుత్ అదికారులు ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో సదానందం తమ సిబ్బందితో హుటాహుటిన సబ్ స్టేషన్ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. దీంతో మంథని టౌన్ తో పాటు కాకర్లపల్లి, సూర య్యపల్లి, గంగాపురి గ్రామాల్లో ఉదయం 10 నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎస్సీ బొంకూర్ సుదర్శన్ సబ్ స్టేషన్ ను సందర్శించి మంథని డిఈ ఈశ్వర ప్రసాద్, ఏఈ చిన్నాల మల్లయ్య లతో పరిస్థితిని సమీక్షించారు. ఎండల తీవ్రత అధి కమవడంతో విద్యుత్ నియంత్రికలో ఆయిల్ లీకేజ్ వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఏఈ మల్లయ్య తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న విద్యుత్ సిబ్బంది సకాలంలో పనులు పూర్తి చేయడం మూలంగా విద్యుత్ సరఫరా కొనసాగించగలిగామన్నారు.

### విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో

## ఘనంగా కార్మికుల దినోత్సవ వేడుకలు



జమ్మికుంట, మే1( ప్రజా జ్యోతి): ప్రపంచ కార్మికుల దినో త్సవాన్ని పురస్కరించుకొని, జమ్మికుంట విద్యుత్ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, కరీంనగర్ సర్కిల్ సూపర్డెంట్ ఇంజనీర్ గంగాధర్ జెండా ఆవిష్కరణ చేశారు..ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఏడిఈ రాజేందర్, జమ్మికుంట టౌన్ ఏ ఈ సురేశ్వర చారి, సబ్ ఇంజనీర్ సౌమ్య, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సంపత్, లైన్ ఇన్స్పెక్టర్లు కుమారస్వామి,ముజీబ్ లైన్మెన్లు సుదర్శన్,ఐలేష్,మోహన్ ,లింగాల కనకయ్య,మహేశ రవి, అసిస్టెంట్ లైన్మెన్ దొడ్డే భాస్కర్ ,రాధాకృష్ణ, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ జూనియర్ లైన్మెన్ పాక వెంకటేష్, బిల్ కలెక్టర్ రచ్చ సతీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చికాగో అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

**నాడు బ్రిటిష్ పన్నులు, నేడు బిజెపి పన్నులు బ్రిటిష్ వారికి పట్టిన గుణపాటమే బిజెపికి వారికి పట్టాలి CITU జిల్లా ఉపాధ్యక్షులు MA. చౌదరి తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జి. తిరుపతి నాయక్**





కోరుట్ల టౌన్, మే 1 ( ప్రజాజ్యోతి)ఈరోజు కార్మిక దినో త్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల బస్టాండ్ ఇన్ గెట్ పక్కన భవన నిర్మాణ కార్మిక సంఘం(CITU ) ఆధ్వర్యంలో వ్యవసాయం మార్కెట్ హమాలి యూనియన్ ఆధ్వర్యంలో జెండాలు ఎగరవేసి మే డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు G.తిరుపతి నాయక్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు MA. చౌదరి,మాట్లాడుతూ వెట్టిచాకిరికి వ్యతిరేకంగా బానిస త్వానికి వ్యతిరేకంగా కార్మికుల హక్కుల సాధన కోసం చికాగోలో జరిపిన ఉద్యమ స్ఫూర్తితో నేడు బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి పిలుపునిచ్చారు. బిజెపి అధికా రంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయని, కార్మిక చట్టాలను తుంగలో తొక్కి,4 నూతన లేబర్ కోడులను తీసుకొచ్చి పారిశ్రామి కవేత్తలకు ఊడిగం చేస్తున్నారని ధ్వజమెత్తారు.రైతులకు శాపంగా మారిన నల్ల చట్టాలను తెచ్చి 750 మంది రైతుల చావుకు బిజెపి కారణమైందని అన్నారు. బిజెపికి దేశభక్తి లేదని దేశాన్ని దోచుకోవడమే వారి లక్ష్యమని రానున్న ఎన్నికల్లో కార్మికులు ఆలోచన శక్తితో రైతు కార్మిక ప్రజా వ్యతిరేక బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. బ్రిటిష్ హయంలో జుట్టు పన్ను మాదిరిగానే బిజెపి ప్రభుత్వంలో జిఎస్టి రూపంలో పిల్లలు తాగే పాలు పెరుగు నిత్యవసర వస్తువులపై 18 శాతం జీఎస్టీలు వేసి పేదల ఉసురు తీసుకుంటుందని అన్నారు. చివరికి చనిపోయాక కూడా శవపేటికల పైన పనులు వేస్తూ బ్రిటీష్ వారిని మించిపోయారని ఎద్దేవా చేశారు. ప్రజలందరూ ఐక్యంతో బ్రిటిష్ వారిని తరిమిన ట్టుగానే బిజెపి వారిని గద్దె, తగిన గుణపాఠం చెప్పాలని, నైజాం నవాబులను ఎదుర్కొని వీర తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన ఎర్రజెండా చరిత్రను వక్రీకరిస్తూ కొన్ని పార్టీలు కార్మిక దినోత్సవం రోజు రాజకీయ జెండాలను ఎగురవేయడం సిగ్గుచేటు అన్నారు. కార్మికుల రక్తంలో తడిచిన ఎర్రజెండాను అవమానిస్తే చూస్తూ ఊరుకోమని కుల మతాలకు పార్టీలకు అతీతంగా ఎవరైనా ఎర్రజెం డాను ఎగరవేయాల్సిందేనని అన్నారు. ప్రపంచవ్యా ప్తంగా అన్ని వర్గాలు జరుపుకునే ఏకైక పండుగ కార్మిక దినోత్సవమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు M.మైపాల్ నాయక్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక యూనియన్ (CITU) జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు కుంచం శంకర్, వర చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు A. విజయ్, అభితేజ, మర్రియా వ్యవసాయ మార్కెట్ హమాలి యూనియన్ మల్లయ్య, ఎర్ర సాయిలు,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే ఈ దేశ సంపద

**పిల్లలలో మానసిక స్థితిని పెంపొందించేందుకే సమ్మర్ క్యాంప్**

**జిల్లా అడిషనల్ ఎస్పీ డి.చంద్రయ్య**






కోనరావుపేట మే 1 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేసవి కాలంలో ఇంటి వద్దనే ఉంటున్న విద్యార్థిని విద్యార్థుల మానసిక స్థితిని పెంపొందించేందుకు కోనరావుపేట మండల కేంద్రంలోనీ గిరిజన ఆశ్రమ పాఠశాలలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేసవి శిబిరాన్ని అడిషనల్ ఎస్పీ డి చంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ నేటి సమా జంలోనీ విద్యార్థులు, యువత మద్యం ధూమపానం గంజాయి లాంటి చెడు వ్యసనాలకు బానిసలై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆన్నారు. విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవడానికి సమ్మర్ క్యాంప్ ఎంతగానో ఉపయోగపడుతుందని, నేటి బాలలే ఈ దేశ సంపద అని పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేసవి శిబిరంలో విద్యార్థిని విద్యార్థులకు యోగ, మార్షల్ ఆర్ట్స్, ఖో.ఖో, కబడ్డీ, డాన్సింగ్, సింగింగ్,విలు విద్య, లతోపాటు పోలీసులు ఉపయోగించే ఆయుధాలపై అవగాహన, తర్ఫీదు పొందిన పోలీసు జాగిలాలచే దొంగలను గుర్తించే విధానంను గూర్చి అనేక విషయాలను జాతీయస్థా యిలో గుర్తింపు పొందిన కోచ్ లతో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇట్టి సమ్మర్ క్యాంపు మే ఒకటి నుండి జూన్ 1 వరకు ఒక నెల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, కోనరావుపేట ఎస్సై డి ఆంజనేయులు, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీసు సిబ్బంది, కోచ్ లు అక్కనపల్లి వినోద్, రాజశేఖర్, బిక్షపతి, మహేందర్, వినోద్, జాషువా, మైఖేల్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చని వారికి బుద్ధి చెప్పాలి

**మాజీ ఎమ్మెల్యే రసమయి**

ఇల్లంతకుంట మే 1 (ప్రజా జ్యోతి) హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ కి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి అని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు .మండలంలోని అనంతారం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని చిట్టివాని కుంట లో ఉపాధి పని చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి మానకొండూర్ మాజీ సభ్యులు రసమయి బాలకిషన్ ఓటును అభ్యర్థించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి,పాలన పట్ల వారికీ వివరించడం జరిగింది. బియర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాజన్న సిరిసిల్ల జిల్లా వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి వేణు రావు, వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్,పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహా రెడ్డి, సర్పంచ్ ల ఫోరమ్ మాజీమండల ఉపాధ్య క్షులు, అనంతారం గ్రామ మాజీ సర్పంచ్ బొల్లం వెంకటేశం, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్యాల రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు వికృతి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీడైరెక్టర్ వొళ్ళాల రవీందర్,ఆకుల శ్రీనివాస్, వొళ్ళాల నర్సయ్య, నాయికి భాస్కర్, రాజయ్య,బట్టి క్రాంతి,కమ్మరి నర్సయ్య తదిత రులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలి

**రాజన్న సిరిసిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాలకు వినతి**

సిరిసిల్ల, మే 1, (ప్రజాజ్యోతి): మే డే సందర్భంగా రాజన్న సిరిసిల్లా జిల్లాకి విచ్చేసిన బీసీ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ లను రాజన్న సిరిసిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యొక్క సమస్యల గురించి వివరించారు. గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎంతో మంది కుటుంబాల అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ లను వెట్టి చాకిరి చేయించి, వారిని చాలి చాలని జీతాలతో, ఉద్యోగ భద్రత లేక వారి కుటుంబాలు రోడ్డున పడడానికి కారణమయ్యేలా చేసిందన్నారు. దీని వలన వారంతా కేసీఆర్ ప్రభుత్వం పైన విసుగు చెంది కాంగ్రెస్ పార్టీ పైన నమ్మకం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావ డానికి వారంతా కృషి చేసారన్నారు. వారి ప్రధాన సమ స్యలైన వాటిలో, 60 సంవత్సరాల నిండిన వారి రిటైర్మెంట్ మెంట్ విషయంలో వారికి న్యాయం చేయాలని, వారికి వేసవి సెలవులు కల్పించాలని, వారికి నెలనెలా 1 తేదీన జీతాలు చెల్లించాలని, పనికి తగ్గ వేతనం ఇవ్వాలని విన్నవించారు. ఇట్టి సమస్యల పైన, వారి యొక్క న్యాయమైన డిమాండ్స్ గురించి మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి శిశు సంక్షేమ శాఖ మంత్రి వసీతక్కతో వారి సమస్యలను పరిష్కరించాలని స్వయంగా ఫోన్ లో మాట్లాడించారు. అలాగే త్వరలో సీతక్కను సిరిసిల్లకి రావాలని కోరారు. అందుకు సీతక్క త్వరలో వారి సమస్యలు అన్ని తీరుస్తామని, వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండి, అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, పట్టణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సానియా, 21 వ వార్డు అధ్యక్షురాలు గోనె శరణ్య, కార్యదర్శి ఎదురుగట్ల వనిత, 22 వ వార్డు అధ్యక్షురాలు రోజా, పట్టణ ఉపాధ్య క్షులు గడ్డం కిరణ్, నాయకులు రెబ్బ శ్రీను, రమేష్, అల్లం సాయి, రఫీక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





## ఎస్సెస్సీ ఫలితాలలో రెయిన్బో హై స్కూల్ ప్రభంజనం

**10 జీపీఏ సాధించిన విద్యార్థులకు అధికారుల అభినందన**





సిరిసిల్ల, మే 1, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని రెయిన్బో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ స్టూడెంట్స్ 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభంజనాన్ని సృష్టించారు. 16 మంది విద్యార్థులలో నలుగురు విద్యార్థులు 10 జీపీఏ, ఇద్దరు 9.8, ఇద్దరు 9.7, 6 మంది విద్యార్థులు 9.0 జిపిఏ ఆపైన సాధించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా 10 జీపీఏ సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, డీఎస్పీలు అభినందించారు.

## పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన ఆక్స్ పర్డ్ విద్యార్థులు





ప్రజాజ్యోతి,కరీంనగర్: పదవ తరగతి ఫలితాల్లో రాంనగర్ లోని ఆక్స్ పర్డ్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ గ్రేడ్ ను సాధించి సత్తాచాటినట్లు ఆక్స్ పర్డ్ హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పు లింగయ్య తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఏ. పూజ, జీ.స్వాతి 10జీపీఏలు సాధించారని, ఏ. సిందూజ, ఎస్.రాంచరణ్ లు 9.8జీపీఏలు సాధించగా, బి. అశ్విత 9.7 సాధించారని తెలిపారు. 9.0 అపైన జీపీఏను 47 శాతం విద్యార్థులు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఈ అద్భుత ఫలితాల సాధనలో తోడ్పడిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం 10 జీపీఏ సాధించడం తమ పాఠశాలలో ఆనవాయితీగా మారిందని పేర్కొన్నారు.

## గంగపుత్ర సొసైటీ సభ్యులను ఓట్లు అభ్యర్థించిన నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్ రావు



గంభీరావుపేట మే 1 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల పరిధిలోనీ సముద్ర లింగాపూర్ 7 గ్రామాల గంగపుత్ర సంఘాల ప్రతినిధుల సమావేశంలో పాల్గొని బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. అనంతరం మండల పరిధిలోని పలు సంఘాల సొసైటీ సభ్యులను ఓట్లు అభ్యర్థించరు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు జెడ్పిటిసి ఎంపీపీ సెస్ చైర్మన్ మాజీ సర్పంచ్లు తదితరులు ఉన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో గెలిస్తే మరింత అభివృద్ధి

మొదటిపేజీతరువాయి..

చేస్తుందన్నారు. వాటికి కట్టుబడి ఉన్నాం అన్నారు. మోడీ మత విద్వేషాలు, కుల విద్వేశాలను బీజేపీ తొక్కాలన్నారు. బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ లో భవిష్యత్ ఉండాలి అనుకున్నోడు వారి పోలింగ్ బూత్ లలో మెజారిటీ తెచ్చుకోవాలనీ చెప్పారు. పేపర్ 1 లో పాస్ అయ్యాం గెలిచామని, పేపర్ –2 లో గెలవాలన్నారు. 5 ఏళ్లు మనమే అధికారంలో ఉంటామని, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం అన్నారు. 500 కి గ్యాస్ అందిస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామఅన్నారు. 10 లక్షల ఆరోగ్య శ్రీ అందించాం అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం అని, మనం చేసినవి చెప్పి ప్రజల్లోకి వెళ్ళాలన్నారు. రేపు సర్పంచ్ కావాలన్న జడ్పీటిసి, ఎంపిటిసి కావాలన్న ముందుకు పోవాలన్నారు. మీ పోలింగ్ స్టేషన్ లలో మెజారిటీ తెచ్చుకోవాలని తెలిపారు.13వ తేదిన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మన అభ్యర్థి వెలి చాల రాజేందర్ రావుని అత్యధిక మెజారిటీ తో గేలిపించడానికి వేములవాడ నాయకత్వం తీవ్రంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కొనరావుపేట, వేములవాడ అర్బన్, రూరల్ కార్నర్ మీటింగ్స్ ఉన్నాయని, ఇప్పటికే మేడిపల్లి, బీమారం, కథలపూర్ మండలాల్లో ఇప్పటికే ఎన్నికల కార్నర్ మీటింగ్స్ పూర్తయ్యాయన్నారు. 3వ తేదిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల వస్తున్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చివరి 10 రోజుల్లో వార్డు వార్డుకు ఇంటింటికీ తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి వేములవాడ లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురవేసాం అన్నారు. ఇప్పుడు పార్లమెంట్ సభ్యుడు గా వెలిచాల రాజేందర్ రావును గెలిపిద్దాం అన్నారు. వారి తండ్రి జగపతి రావు ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ, మార్క్ ఫెడ్ చైర్మన్ గా చేశారని గుర్తు చేశారు. రాజేందర్ రావు చదువుకున్న వ్యక్తి అని, మృదుస్వభావి అన్నారు. రాజేందర్ రావు ని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ,రేవంత్ రెడ్డి బలపరిచిన వ్యక్తి అన్నారు.



రాజేందర్ రావు ఎంపిగా గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధించవచ్చన్నారు. గత ఎన్నికల్లో ఎలాగైతే కష్ట పడ్డారో ఇప్పుడూ కూడ ప్రతీ ఒక్కరూ ఓక సుశక్తులైన సైనికుడు లాగా పని చేయాలన్నారు. మన ప్రాంతం ఉండి మెజారిటీ ఎక్కువ ఇస్తే రేవంత్ రెడ్డి మన ప్రాంతానికి ఎక్కువ నిధులు కేటాయించే అవకాశం ఉందన్నారు. గతంతో సంఘాల వారీగా వారిని ఎలాగైతే ఒప్పించి మెప్పించారో అలాగే ఇప్పుడు కూడ అలానే సంఘాలను కలసి ఓట్లను అభ్యర్థించాకి..ఇది గెలిస్తే ఎంపిటిసి ,జడ్పీటిసి ,సర్పంచ్ ఎన్నికల్లో అన్ని గెలుచుకోవచ్చన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాలు వివరించాలన్నారు. ఆర్టీసిలో ఉచిత ప్రయాణం అందిస్తున్నాం అన్నారు. బ్లాక్ ,మండల,జిల్లా నాయకత్వం నాలుగున్నర నెలల క్రితం ఎలా ముందుకు వెళ్ళారో ఇపుడు కూడా అలాగే పని చేయాలన్నారు. తక్కువ సమయం ఉన్నందున అందరం కలిసి పనిచేద్దాం అన్నారు. రాష్ట్రంలో మంచి పరిణామాలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి డబుల్ డిజిట్ దాటుతుందని, అందులో కరీంనగర్ కూడా ఉండాలన్నారు. కారు గారేజికి వెళ్లిందని కేటీఆర్ చెబుతున్నారని, ఆ కారు మళ్ళీ వచ్చే పరిస్థితి లేదన్నారు. వారి 10 సంవత్సరాల కాలంలో భూకబ్జాలు ,మైనింగ్ అక్రమాలు , మేడిగడ్డ కూలిపోయింది ,అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. ప్రజలు బిఆర్ఎస్ ను నమ్మే పరిస్థితి లేదన్నారు. బిఆర్ఎస్ 3 వస్థానానికి పరిమితం అయిందని, వినోద్ కుమార్ నాన్ లోకల్ అని, ఇన్చార్జి కూడా నాన్ లోకల్



అన్నారు. రాజేందర్ రావు తండ్రి జగపతి రావు ఈ ప్రాంతానికి ఎంతో సేవ చేశారన్నారు. బండి సంజయ్ ఈ ప్రాంతంలో పోటీ చేసినప్పుడు కొత్తవాడు కాదా అన్నారు. వినోద్ కుమార్ ఈ ప్రాంతం వాడు కాదని,పొన్నం ప్రభాకర్ ఎంపిగా అయినప్పుడు పాస్ పోర్ట్, తిరుపతి కి రైలు వచ్చిందని, కేంద్రీయ విద్యాలయాల వచ్చాయన్నారు. వినోద్ కుమార్ సిరిసిల్ల క్లస్టర్ ను వరంగల్ తీసుకెళ్లారన్నారు. బండి సంజయ్ ప్రసాద్ పథకం ద్వారా వేములవాడ కొండగట్టు లకు ఏమైనా తెచ్చాడా అన్నారు. ముఖ్యమంత్రి వేములవాడ నియోజకవర్గానికి 10 కోట్ల నిధులు కేటాయించారని, 34 కుల సంఘాలకు, మంచి నీటికి, రోడ్లకు నిధులు ఇచ్చాం అన్నారు. వడ్ల కొనుగోలు గ్రామాల్లో మొదలయ్యాయని, గత సంవత్సరంకి..ఇప్పటికీ తేడా తీయండన్నారు. ఇప్పటి వరకు 95 వేల టన్నుల వడ్లు తీశామని, గత సంవత్సరం ఇదే మే డే రోజు వరకు 5 వేల టన్నులు కూడా కొనలేదన్నారు. బండి సంజయ్ కి వేములవాడ ప్రాంతం నుండి తగిన బుద్ధి చెప్పాలని, గత ప్రాంతంలో ఇచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ తేవాలన్నారు. వేములవాడ నియోజకవర్గంలో బలంగా ఉన్నామనే ఇంటెలిజెన్స్ రిపోర్ట్ ద్వారా తెలుసుకొని 8వ తేది మోడీనీ వేములవాడకి తీసుకొస్తున్నారన్నారు. బీజేపీ మళ్ళీ అదికారంలోకి వస్తే ఎస్సి ఎస్టీ బీసీ ల రిజర్వేషన్లు తొలగిస్తారన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకుపోవవాలన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే మహిళలకు, నిరుద్యోగులకు ఏటా లక్ష రూపాయల సహాయం చేస్తారన్నారు.

# గ్రామ గ్రామాన ఘనంగా మేడే ఉత్సవాలు

శంకరపట్నం, మే 1(ప్రజాజ్యోతి) మానకొండూరు నియోజకవర్గం, శంకరపట్నం మండలం కేంద్రంతో పాటుగా వివిధ గ్రామాలలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామాన లాల్ జెండాలను కార్మికులు, కర్షకులు ఎగురవేసి పండగ వాతావరణాన్ని సృష్టించి బుధవారం మేడేను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిపిట్టల సమ్మయ్య.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెలమరెడ్డి రాజిరెడ్డి, సిఐటియు ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు వంగ బిక్షపతి,హమాలి సంఘం నాయకులు బిల్డింగ్ వర్కర్స్ ల ఆధ్వర్యంలో ఎర్రజెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రాజిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య,లు మాట్లాడుతూ,దేశంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్పొరేట్ సంస్థల యజమానులకు ఊడిగం చేస్తున్నాయని అన్నారు.కొత్తగట్టు, గద్దపాక, ఎరడపల్లి, మొలంగూర్, కన్నాపూర్ ,లింగాపూర్, తాడికల్, గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో మే డే ఉత్సవాల సంబరాలు కార్మికులు కరకులు సాహభరితంగా జరుపుకున్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ,కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని,త్యాగాలు,పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని,కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు,అమెరికా నగరం హే మార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మికుల సమైక్య సోషలిస్ట్ కార్మిక



సంఘాల సమ్మె హే మార్కెట్లో భారీ నిరసన ప్రదర్శన ఎనిమిది గంటల పరిధినంకై కదం తొక్కిన కార్మికులు పెట్టుబడిదారులు,వారి గుండాలు,పోలీసులు జరిపిన తుపాకుల కాలుపులో చనిపోయిన వారి రక్తం తలసి ఎగిరిసిన ఎర్రజెండే మేడే అని అన్నారు.75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పౌర ప్రజాసౌమ్య పాలన అంతమైందని పెట్టుబడిదారీ విధానం కొనసాగుతుందని కార్మిక వర్గం దిశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు 29 చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడుదాలకు అనుకూలంగా నాలుగు కోడ్ లను తెచ్చిందని, పెన్షన్ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.సివిల్ సప్లై హమాలి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఎగుమతి–దిగుమతి రేట్లు క్వింటాలకు రూ.40/– పెంచాలని,హమాలి,ఆటో,ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని,భవన నిర్మాణ కార్మికుల మరణానికి 10 లక్షల చెల్లించాలని ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని,సింగరేణి కాంటాక్ట్ కార్మికులను ఆర్టీసీలో పని చేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లను పర్మనెంట్ చేయాలని సింగరేణిలో గుర్తింపు పత్రం ఇవ్వాలని,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ ఉద్యోగుల సిసిఎస్ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.అంగన్వాడి,ఆశ,మధ్యాహ్న భోజనం కార్మికులకు 26,000 కనీస వేతనం చెల్లించాలని తగ్గించాలని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని బ్యాంకులను కుదించారదని, గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ విధానాన్ని సవరించి పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని,అన్ని రకాల కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు జిల్లాలోని కార్మికులు కర్షకులు అందరూ మేడే ఉత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల మండల నాయకులు, కార్యకర్తలు, జయ రాములు, జూల శ్రీనివాస్, బిక్షపతి, సత్యనారాయణ, తిరుపతి, రాజు, కన్నం సదానందం, ఉపాధ్యక్షుడు తాడవేని రవి, మహేందర్, నాగరాజు, మల్లేష్, తిరుపతి, దొమ్మేటి వెంకటస్వామి, పిట్టల రామస్వామి చాగంటి అంజయ్య.జణపట్ల ధేవయ్య,బొజ్జ సంపత్, మేకల రవి చిట్యాల బిక్షపతి, ఏం డి ఆలీ, పెయింటర్ సంఘం వెంకన్న, ఆటో యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ఖర్చులను కట్టుదిట్టంగా నమోదు చేయాలి

**పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా**
**ఎన్నికల ఖర్చుల నమోదు అంశంపై అభ్యర్థులతో సమావేశం నిర్వహించిన పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు**

పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే -01: ఎన్నికల ప్రచారం నిమిత్తం వినియోగించే ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థులు తమకు అందించిన రిజిస్టర్లలో కట్టుదిట్టంగానమోదు చేయాలని పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా అన్నారు.బుధవారం పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల ఖర్చుల నమోదు అంశంపై అభ్యర్థులతో మొదటి దశ సమావేశం నిర్వహించారు. పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రచార నిమిత్తం వినియోగించే ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థులు తమకు అందించిన రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో 3 సార్లు అభ్యర్థులతో ఎన్నికల ఖర్చులపై రివ్యూ నిర్వహించడం జరుగుతుందని , తదుపరి రెండు సమావేశాలు మే 6, మే 11 తేదీలలో నిర్వహిస్తామని అన్నారు. ఎన్నికల ఖర్చులు వివరాల పరిశీలన కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న 42 మంది అభ్యర్థులలో నేడు 29 మంది అభ్యర్థులు/ ఏజెంట్లు హాజరయ్యారని, సమావేశానికి హాజరుకాని అభ్యర్థులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, తదుపరి సమావేశాలకు తప్పనిసరిగా అభ్యర్థులు లేదా ఏజెంట్లు హాజరు కావాలని, ఎన్నికల ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు సమర్పించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించి అందర్నీ చైతన్య పరచడమే ప్రధాన లక్ష్యం

**సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే**
**www.cybercrime.gov.in నందు రిపోర్ట్ చేయండి**
**1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చెయ్యండి**
**సైబర్ సెక్యూరిటీ ఏసీపీ వెంకటరమణ**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 1:సైబర్ నేరాలపై అవగాహన కల్పించి అందర్నీ చైతన్య పరచడమే ప్రధాన లక్ష్యం అని సైబర్ సెక్యూరిటీ ఏసీపీ వెంకటరమణ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఏసిపి సైబర్ జాగృకత దివాస్ కార్యక్రమం లో భాగంగా సైబర్ సెక్యూరిటీ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో గోదావరిఖని లోని మెడికల్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరగాళ్ళు పాల్పడే ఆర్థిక నేరాలు మరియు ఆర్థికేతరా నేరాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ....ప్రస్తుత సమాజం లో జరుగుతున్న సైబర్ నేరాలు ఓటీపీ ఫ్రాడ్స్, బయోమెట్రిక్, క్రెడిట్ కార్డ్స్ రిలేటెడ్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఆన్లైన్ పే మెంట్స్ అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, నకిలీ సిమ్ కార్డ్స్, లోన్ యాప్స్, నకిలీ వెబ్ సైట్స్, www. cybercrime. gov.in, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా https://cybercrime.gov.in/ ద్వారా ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు.

# పారదర్శకంగా లోక్ సభ ఎన్నికల నిర్వహణకు చర్యలు






పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -01: లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి బ్యాలెట్ పేపర్ ముద్రణ, హోం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పార్లమెంట్ స్థానానికి పోటిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు ర్యాండమై జేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పేపర్లు అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా పంపిణీ చేయాలని సూచించారు. పారదర్శకంగా హోం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, మే 3 నుంచి మే 6 వరకు మొదటి విడత, మే 8న రెండవ దశ హోం ఓటింగ్ పూర్తి చేయాలని, హోం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం ముందస్తుగా సంబంధిత ఓటర్లకు అందించాలని, ఇంటి వద్ద ఓటు వేసే సమయంలో ఓటు గోప్యత కాపాడేలా చూడాలని, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయాలని అన్నారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో తుది ఓటర్ జాబితా రూపొందించామని, ప్రతి ఓటర్ కు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఓటరు తుది జాబితా రూపొందించి గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థులకు అందజేశామని, ఓటర్ సమాచార స్లిప్పులను ప్రతి ఓటర్ కు అందేలా బూత్ స్థాయి అధికారులతో పంపిణీచేస్తున్నామని, హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారి వివరాలు ఓటర్ జాబితాలో స్పష్టంగా మార్క్ చేశామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పెండింగ్ లో ఉన్న 6400 ఓటరు గుర్తింపు కార్డులు మరో 5 రోజుల్లో వస్తాయని, వాటిని త్వరితగతిన పంపిణీ చేస్తామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, మొత్తం 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతాయని, 1000 బ్యాలెట్ యూనిట్లు కొత్తగా వచ్చాయని, ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి చేసి ర్యాండమైజేషన్ ప్రక్రియ 2 రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ లను ఏర్పాటు చేశామని, హోమ్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేశామని, మే 3 నుంచి హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామని, ఓటర్ల సీక్రసీ సంరక్షణకు చర్యలు తీసుకుంటామని, హోమ్ ఓటింగ్ షెడ్యూల్, వివరాలు పోటీలో ఉన్న అభ్యర్థులకు అందజేశామని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, రిసెప్షన్ కేంద్రం నుంచి కౌంటింగ్ స్ట్రాంగ్ రూమ్ కు పోలింగ్ సామాగ్రి తరలించేందుకు ప్రణాళిక బద్ధంగా కట్టుదిట్టమైన భద్రతతో ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో రెండు కౌంటింగ్ కేంద్రాలు ఉంటాయని అన్నారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, క్రిటికల్, అర్బన్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సీసీ కేమేరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికలలో ప్రలోభాలు జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామని, స్టాటిక్ సర్వే లెన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్, అకౌంటింగ్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు పకడ్బందీగా విధులు నిర్వహిస్తున్నాయని, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు నిర్వహించిన తనిఖీలలో 1.4 కోట్ల పైగా నిధులను జప్తు చేశామని, ఎన్నికల అభ్యర్థుల ప్రచార ఖర్చుల వివరాలు పకడ్బందీగా నమోదు చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అవసరమైన మేర మైక్రో అబ్జర్వర్లు అందుబాటులో ఉన్నారని వారికి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. గతం కంటే పోలింగ్ శాతం పెరిగేలా ఓటర్ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని, ఓటింగ్ లో ప్రతి వర్గానికి చెందిన ప్రజలు పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, పరిశ్రమలు, విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, వివిధ సంఘాలతో ఓటింగ్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్, డి.పి.ఓ ఆశా లత , ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

**సిరిసిల్లలో మెజారిటీ వచ్చేలా కృషి చేయాలి**
**బీజేపీ, బీఆర్ఎస్ లకు ఓటేసి వృధా చేసుకోవద్దు**
**ఎంపిలుగా బండి సంజయ్,**
**వినోద్ కుమార్ చేసిందేమి లేదు**
**బీసీ, రావాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



రాజన్న సిరిసిల్ల, మే 1, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల జిల్లా డిసిసి కార్యాలయంలో సిరిసిల్ల డిసిసి అధ్యక్షులు, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుతో కలిసి బీసీ, రావాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల కార్మికులకు ప్రత్యేకంగా కాంగ్రెస్ పక్షాన మే డే శుభాకాంక్షలు తెలిపారు. గత వారం రోజులుగా ప్రధాన మంత్రి ప్రకటనలు చూస్తే ప్రధాని పదవికే కలంకితం తెచ్చే విధంగా దిగజారి మాట్లాడుతున్నారన్నారు. మొదటి, రెండవ దశ పోలింగ్ ఎన్నికల తరువాత ప్రధాన మంత్రి మోడీ వైఖరి లో పూర్తిగా అసహనం వచ్చిందన్నారు. ఉత్తర, దక్షిణ భారత దేశంలో జరిగిన పోలింగ్ లో బీజేపీ గ్రాఫ్ పడిపోవడానికి గల కారణాలు నరేంద్ర మోడీ ప్రకటనలే అన్నారు. ఇప్పటికే 30 సంవత్సరాల తరువాత బీజేపీ కి స్పష్టమైన మెజారిటీ వచ్చింది.. అంత మెజారిటీ వచ్చినా అయినా అబ్ కి బార్ చార్ సౌ అంటున్నారన్నారు. దేశంలో ఉన్న మేదావులు , ప్రజాస్వామిక వాదులు ఆలోచించాలన్నారు. దేశంలోని సంపద అంతా అదానీ, అంబానీ లకు అప్పగిస్తున్నారని, మోడీ నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రధాన మంత్రి గారు 400 సీట్లు గెలుచుకుంటే బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి ఎస్సి ,ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు తొలగించవచ్చు అని చూస్తున్నారన్నారు. మూడవ వంతు అంటే 543 ఎంపీల్లో 400 మెజారిటీ ఉంటే రాజ్యాంగాన్ని మార్చవచ్చు అని చూస్తున్నారని, భవిష్యత్ లో నియంతలాగ ఉండాలని చూస్తున్నారన్నారు. దేశ సంపద అంతా అదానీ ,అంబానీ లకు గుజరాత్ కుటుంబాలకు లకు అప్పగించాలని చూస్తున్నారన్నారు. దేశంలో దళితులు ,గిరిజనులు, బడుగు బలహీన వర్గాలు ఉండకుండా చూడాలనీ చేస్తున్నారని, అందుకే ఆ ఆలోచనతో అబ్ కి బార్ చార్ సౌ అంటున్నారన్నారు. క్షేత్ర స్థాయిలో బీజేపీకి ఎవరు ఓటు వేయడం లేదని, గతంలో 4 లక్షల మెజారిటీ తో గెలిచిన సీట్లు కూడా ఇప్పుడు 50 వేలు లక్ష తో ఓడిపోతున్నాయని ఇంటెలిజెన్స్ సర్వేలు చెబుతున్నాయన్నారు. దేశంలో కాంగ్రెస్ వస్తే ఆస్తులు ముస్లింలకు ఇస్తారని అంటున్నాడు..మంగళ సూత్రాలు గుంజుకుంటరని అంటున్నాడన్నారు. ప్రధాన మంత్రి స్థాయి వ్యక్తి అర్బన్ నక్సలిజం వస్తుందని అంటున్నాడు .హనుమాన్ చాలీసా చదవనివ్వమని అంటున్నాడని, దేశంలో బడుగు బలహీన వర్గాలు ఎవరు బీజేపీ వైపు లేరన్నారు. నిన్న రాష్ట్రానికి వచ్చిన మోడీ జహీరాబాద్ లో టాక్స్ వసూలు చేస్తున్నారని అంటున్నారన్నారు. ప్రధాన మంత్రి స్థాయికి ఎంత దిగజారి మాట్లాడుతున్నారన్నారు. దేశంలోని 11 లక్షల కోట్ల సంపద ఎల్ ఐసీ, ఎయిర్పోర్ట్ , పోర్టులు, బీఎస్ఎన్ఎల్ తో సహా ఏఏలకు అదానీ,అంబానీ లకి అప్పగించింది వాస్తవం కాదా అన్నారు. బీజేపీ ఒక్క సీటు గెలిచిన భవిష్యత్ కాలంలో ఎస్సి ,ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు ఉండవన్నారు. ఆనాడు మండల కమిషన్ తెస్తే అద్వానీ కమండల్ పేరుతో యాత్ర చేసి దేశం మొత్తం అల్లకల్లోలం చేసింది వాస్తవం కాదా అన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ గారు ఈదేశంలో రిజర్వేషన్ రహిత భారత దేశం తెస్తామన్నది వాస్తవం కాదా అన్నారు. రాహుల్ గాంధీ దేశంలో ఉత్నా అబాది ఇత్నా ఇచాదరి అంటే కుల గణన చేస్తామంటే దానికి వ్యతిరేకంగా కేంద్ర బీజేపీ నాయకత్వం సుప్రీం కోర్టులో అఫిడవిట్ ఇచ్చింది వాస్తవం కాదా అన్నారు. బండి సంజయ్ కూడా దళితుల రిజర్వేషన్లు అవమానకరంగా మాట్లాడింది వాస్తవం కాదా అన్నారు. బీజేపీ ఫ్యూడలిస్ట్ ల పార్టీ ,వ్యాపారస్తుల పార్టీ అని, దేశం మొత్తం మీద 3040 లక్షల ఖాళీలు ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు.. రిజర్వేషన్ల ద్వారా వస్తారని అన్నారు. యుపిపిఎస్సీ ద్వారా ఐఏఎస్, ఐపీఎస్ లకు సంబంధించి రిజర్వేషన్లు ఇవ్వడం లేదు పార్లమెంట్ సాక్షిగా జవాబు చెప్పారు కదా అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి మన హక్కులు కాపాడుకోవడానికి రిజర్వేషన్లు కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడండి అని సూచించారు. రిజర్వేషన్ల తొలగింపుకు కుట్ర జరుగుతోందన్నారు. 2023 డిసెంబర్ లో అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం అన్నారు. కేంద్రం నుండి నిధులు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీ గెలిపించాలని, తెలంగాణలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గెలిస్తేనే ఇవన్నీ పథకాలు అమలు చేయడానికి ఉంటుందన్నారు. కార్యక్రమాలు కొనసాగాలన్న.. మరింత అభివృద్ధి జరగాలన్న కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ లకు ఓటు వేసి వృదా చేసుకోవద్దన్నారు. దేశంలో నియంత్రుత్వనికి వ్యతిరేకంగా ,త్యాగాల ఇందిరమ్మ ,రాజీవ గాంధీ ప్రాణాలు అర్పించిన కుటుంబం నుండి మానవతా వాది రాహుల్ గాంధీ నాయక్వతన్ని బలపరుద్దాం మని, దేశాన్ని ముందుకు తీసుకుపోదాం అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఎన్నికల కోడ్ అయిపోగానే సిరిసిల్ల చేనేత కార్మికుల కు గత 10 సంవత్సరాలుగా ఇచ్చిన ప్రణాళిక కన్న మంచిగా ప్రణాళిక అమలు చేస్తామని, ప్రతి కార్మికుడు ఆర్థికంగా ఎదిగేలా చేస్తాం అన్నారు. మహిళా సంఘాలకు బలోపేతం చేస్తూ వారికి వడ్డీలేని రుణాలు ఇస్తూ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా చేతి వృత్తులకు ప్రోత్సహిస్తున్నామని, పరిశ్రమ కాపాడుకోవడమే కాదు మంచి.. భవిష్యత్ లో సిరిసిల్ల రికగ్నైజ్ బ్రాండ్ క్రియేట్ చేస్తాం అన్నారు. 3 వ తేది ముఖ్యమంత్రి వస్తున్నారని, ఈ ప్రాంత సమస్యల పై వారికి అవగాహన ఉందన్నారు. సిరిసిల్ల సభను విజయవంతం చేయాలన్నారు. బీజేపీ స్వతంత్రం వచ్చిన తర్వాత మొదటిసారి చేనేత పై జీఎస్టీ విధించారని, సిరిసిల్ల క్లస్టర్ ను వరంగల్ కి తరలించారని, సిరిసిల్ల చేనేత కి బండి సంజయ్ ఏం చేశారో చేనేత చౌరస్తా లో చర్చకు రావాలన్నారు. ఆనాడు టెస్కో ద్వారా మహిళలకు స్వయం సమృద్ధి అవకాశాలు కల్పించాం అని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని, సిరిసిల్ల లో మరింత మెజారిటీ రావాలన్నారు. సిరిసిల్ల పట్టణంలో మంచి స్పందన వచ్చిందని, వారంతా కాంగ్రెస్ అండగా ఉన్నారన్నారు. పార్లమెంట్ సిట్టింగ్ సభ్యులు నియోజకవర్గానికి ఏం పని చేశారో చెప్పాలి.. నేతన్నలకు ఏం తెచ్చారన్నారు. అక్షింతలు రాముడు ఫోటో పెట్టి ఓట్లు అడగడం కాదు, 5 ఏళ్లు పార్లమెంట్ సభ్యుడిగా నువ్వు ఏం చేశావ్..కేంద్రం ఏం చేసిందో చెప్పాలన్నారు. కేంద్రం నుండి ఏం తెచ్చారు.. గాడిద గుడ్డు అన్నామని, ఏం అగౌరవ పరచలేదన్నారు.